క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పేరాల వీరేష్



తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పేరాల వీరేష్‌ను ఆ పార్టీ నియమించింది. సోమవారం పేరాల వీరేష్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



తిరుమలగిరిలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, గంట అమరేందర్‌రెడ్డి, జమ్మిలాల్, ప్రేమ్‌ప్రసాద్, భాస్కర్, రామోజీ, విశ్వేశ్వర్, బాలకృష్ణ, శ్రీను, సుధాకర్, నర్సింహ, వంశీ, ఉపేందర్, నాగేంద్రచారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిమల్లు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిలి వెంకన్న, పచ్చిపాల వెంకన్న, తాళ్లపెల్లి సురేష్, బర్పటి ఉపేందర్, మామునూరి ఉపేందర్, పాక అమృతమల్లు, రేసు లింగయ్య, పులిగిల లింగయ్య, కూజ ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రామన్న ఆశయాల సాధనకు ఉద్యమిస్తాం

దురాజ్‌పల్లి : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదే రామన్న ఆశయాల సాధనకు ఉద్యమిస్తామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. సోమవారం బాదే రాములు 4వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, రమేష్, పెద్దింటి అశోక్, వినోద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

చివ్వెంల : ఎర్రసూర్యాతండా గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ శివారులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, సర్పంచ్ ధరావతు రాజు, ధరావతు బాలు నాయక్ పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

నూతనకల్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 22న నిర్వహించే పీవైఎల్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు వీరబోయిన రమేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి మరోసారి అధికారంలోకి రావడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దేసోజు మధు, మరికంటి సైదులు, సంజీవ, ఉప్పలయ్య, వెంకన్న, మల్సూర్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పర్యావరణానికి వరం.. హరితహారం



సూర్యాపేట రూరల్ : హరితోత్సవంలో భాగంగా గాంధీనగర్‌లోని ట్రీపార్కులో మొక్కలు నాటుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : తాళ్లఖమ్మంపహాడ్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు, తదితరులు



మద్దిరాలలో హరితహారం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సూర్యాపేట రూరల్ : 70 ఏళ్ల పరాయి పాలనలో ధ్వంసమైన పర్యావరణానికి తెలంగాణ హరితహారం గొప్ప వరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీనగర్‌లో తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమాన్ని మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 2014కు ముందు అటవీశాఖకే పరిమితమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని, పట్టించుకునే నాథుడే లేడన్నారు. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం.. నేడు పచ్చని పంటలతో, దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉందని తెలిపారు. అతి తక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రివల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అనారోగ్యాలకు చెట్లను పెంచడం ద్వారానే అడ్డుకట్ట వేయవచ్చని హరితహారం కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

కేసీఆర్ పాలనలో పల్లెల్లో పచ్చదనం

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చని వాతావరణాన్ని సంతరించుకున్నాయని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని తాళ్లఖమ్మంపహాడ్ గ్రామంలో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం వెంకన్న, ఏపీఓ వెంకన్న, ఉప సర్పంచ్ సైదులు, అధికారులు కిరణ్మయి, స్వప్న, మమత, స్రవంతి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం హరిత దినోత్సవాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీ, వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని బాధ్యతాయుతంగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహన రావు, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, సిబ్బంది రాజు, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. కుంచమర్తిలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు మొక్కలు నాటారు. అలాగే తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎంసీ చైర్మన్ తండ లింగమూర్తిగౌడ్ మొక్కలు నాటారు. ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రవీందర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సైదులు, నాగరాజు, విజిత, శ్రీనివాస్, శేఖర్, నర్సయ్య, కృష్ణయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : హరిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.

తెలంగాణకు మణిహారం హరితహారం

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏపీఓ వెంకన్న, టీఏ అశోక్, వడ్డాణం మధుసూదన్, సర్పంచ్ ఇంతియాజ్‌ఖాతూన్, ఎంపీటీసీ మార్త అనిత, వెంకట్‌రెడ్డి, బీఎస్ ముదిరాజ్, మల్యాల నర్సయ్య, వల్లపు రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

చివ్వెంల : గ్రామాల్లో పచ్చదనం కోసమే తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉండ్రుగొండ, వల్లభాపురం, రాజుతండా గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని ఎస్సారెస్పీ కాలువల వెంట రెండు వేల మొక్కలు నాటారు. నాటిన మొక్కల సంరక్షణపై సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ భద్రు నాయక్, డీఈ శ్రీనివాస్, ఎంపీడీఓ ఎల్.లక్ష్మి, ఎస్ఐ విష్ణుమూర్తి, ఎంపీఓ టి.గోపి, పీఆర్ఏఈ లింగా నాయక్, ఇరిగేషన్ ఏఈ సుజాత పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ కృష్ణసందీప్, ఎంఈఓ నకిరేకంటి రవి, సీసీలు చెన్నయ్య, సైదులు, ఏకస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన హరిత దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఏపీఓ శ్రీరాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమం ద్వారా కాలువలు, రోడ్ల వెంట మొక్కలు నాటారు. పుప్పాలగూడెం రోడ్డుకు మండల స్థాయి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్ప, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ నగేష్, ఏఈ రామారావు, ఎంపీఓ సంజీవ, ఆర్ఐ అంజయ్య, సర్పంచ్ వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, కూలీలు పాల్గొన్నారు.



తిరుమలగిరి : తొండలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత



చివ్వెంల : ఉండ్రుగొండలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, పాల్గొన్న తహసీల్దార్



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి



పెన్‌పహాడ్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, తదితరులు



అర్వపల్లి : కుంచమర్తిలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎంపీపీ రేణుక, సర్పంచ్ ఉపేంద్ర



ఆత్మకూర్ (ఎస్) : పుప్పాలగూడెం రోడ్డు వెంబడి మొక్కలు నాటుతున్న అధికారులు



తుంగతుర్తిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కవిత, అధికారులు, తదితరులు



మద్దిరాల గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎస్ఏ.రజాక్

తోటి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

భానుపురి : తమతో కలిసి పనిచేస్తూ మరణించిన, గాయపడిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత యూనియన్ నాయకులదే అని సూర్యాపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన, మరణించిన ఎలక్ట్రీషియన్ సభ్యుల కుటుంబాలకు సోమవారం జిల్లా కేంద్రంలో యూనియన్ తరఫున ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. కార్మికులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా, ఎల్ఓసీల ద్వారా వైద్యాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారులు కటారి రాము, పిట్టల లింగయ్య, అధ్యక్షుడు బొమ్మగాని వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇరుగు సంజీవ, కోశాధికారి రాజబోయిన వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, పట్టణ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, మాజీ కౌన్సిలర్లు తండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, యూనియన్ సభ్యులు బండారు సతీష్, మహమ్మద్ అమీర్, మహేష్, మారోజు చరణ్ పాల్గొన్నారు.

స్కూళ్లకు చేరిన యూనిఫాం

అర్వపల్లి : ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి మండలంలోని పాఠశాలలకు సోమవారం యూనిఫాంలు చేరాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో 32 ప్రభుత్వ, ఒక కేజీబీవీ ఉన్నాయి. వీటిలో సుమారు 2,134 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ఈ సంవత్సరానికి గాను దర్జీల వద్ద యూనిఫాంలను కుట్టించి అన్ని పాఠశాలలకు పంపడం జరిగిందని ఎంఈఓ బి.బాలునాయక్ తెలిపారు. ఈ యూనిఫాంలను వెంటనే పిల్లలకు పంపిణీ చేయాలని హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు.

కంఠమహేశ్వర వేడుకల్లో మంత్రి, ఎమ్మెల్యే

నాగారం : ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో నిర్వహించే పండుగలతో ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందన్నారు. అనంతరం స్వామి వారికి భక్తులు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య గౌడ్, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, చిప్పలపల్లి సోమయ్య, రమేష్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



మంత్రి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న గ్రామస్తులు

21, 22 తేదీల్లో తెలంగాణ బచావో యాత్ర



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : అభివృద్ధి ముసుగులో తెలంగాణ వనరులను దోచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 21, 22 తేదీల్లో ఆయన స్వగ్రామం అక్కంపేట నుంచి మేడారం వరకు నిర్వహించనున్న తెలంగాణ బచావో యాత్ర పోస్టర్లను సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాబోయిన కిరణ్ కుమార్, జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, కృష్ణ, నాగ, సాయి ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లులో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మద్దిరాల : జి.కొత్తపల్లి, మామిళ్లమడవ, చిన్ననెమిల గ్రామాల్లోని ఐదు పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎస్ఐ నర్సింగ్ వెంకన్నలు సోమవారం పరిశీలించారు. వారి వెంట ఆయా గ్రామాల బీఎల్ఓలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారులు పోలింగ్‌కు సంబంధించిన భద్రత ఏర్పాట్లు చూస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో సోమవారం పోలింగ్ బూత్‌లను అధికారులు పరిశీలించారు. ఏనుబాముల, కోటినాయక్ తండా, పాతసూర్యాపేట, నెమ్మికల్, ఇస్తాళాపురం, గట్టికల్లు, పాతర్లపహాడ్ గ్రామాల్లో తహసీల్దార్ పుష్ప, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఆర్ఐ అంజయ్యలు పోలింగ్‌బూత్‌లను పరిశీలించి రాష్ట్ర అధికారులకు నివేదికను పంపారు.

నూతనకల్ మండలంలో..

నూతనకల్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎస్ఐ ప్రసాద్‌లు సోమవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వారి సౌకర్యార్థం ర్యాంపుల ఏర్పాటు మొదలగు అంశాలను పరిశీలించారు. సౌకర్యాలు లేని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం, అన్నారం, అనాజిపురం, దోసపహాడ్, చీదెళ్ల, లింగాల గ్రామాల్లో తహసీల్దార్ శేష గిరిరావు, ఏఎస్ఐ వెంకటరత్నంలు సోమవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మట్టయ్య, బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

12రకాల నిత్యావసరాలు అందించాలని వినతి

దురాజ్‌పల్లి : రేషన్ షాపుల ద్వారా పేదలకు 10 కేజీల సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా అందించాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డీటీ ప్రియాంకకు వినతిపత్రం అందించి మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు, రూ.450 ఉన్న గ్యాస్ ధర రూ. 1250 చేరడానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకళ, జయమ్మ, సింహాద్రి, వీరబాబు, శ్రీకాంత్, నితిన్, మౌనిక, సునీత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారీతిన సభ్యత్వాలు ఇస్తున్నారని ధర్నా

భానుపురి : ఎలాంటి స్క్రీనింగ్ టెస్ట్, సొసైటీ సభ్యుల తీర్మానం లేకుండా మత్స్యకారుల నుంచి డబ్బులు వసూలు చేసి సొసైటీలో సభ్యులుగా నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ఎదుట నూతనకల్ మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గ్రామానికి చెందిన మత్స్య సొసైటీలో సొసైటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రస్తుత చైర్మన్ తన బంధువులకు అక్రమంగా సభ్యత్వాలు ఇప్పించారని తెలిపారు. ఒక్కొక్కరి దగ్గర రూ.3000 వసూలు చేసి కార్యాలయంలో టైపిస్టుగా పనిచేసే శ్రీరామ్ ద్వారా అధికారులకు ముట్ట చెప్పినట్లు వారు ఆరోపించారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి సొసైటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో బొడ్డు లక్ష్మయ్య, రామకృష్ణ, రాజాలు, మన్నె ముత్తయ్య, పిట్టల సైదులు, బట్టు శ్రీను, దుండిగాల శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.



మత్స్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మత్స్యకారులు

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

దురాజ్‌పల్లి : కేసీఆర్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు మురగుండ్ల లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించి మాట్లాడారు. రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించాలని కోరారు. రైతులు, కౌలు రైతులకు పంటల నష్టపరిహారం ఇవ్వాలని, పోడు రైతులందరికీ పట్టాలివ్వాలని అన్నారు. పంటల మద్దతు ధరలను డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారస్ ప్రకారం నిర్ణయించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మామిడి నర్సయ్య, గోపగాని రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

పేట మున్సిపాలిటీకి హరితహారం అవార్డు



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయి హరితహారం అవార్డు వచ్చింది. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా పేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ పి.రామానుజులరెడ్డిలకు ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో హరితహారం కార్యక్రమంలో పచ్చదనం పెంపొందించడంతో మున్సిపాలిటీకి అవార్డు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయ్ మృతి పార్టీకి తీరని లోటు

నూతనకల్ : బిక్కుమళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కప్పల కంట్లం కుమారుడు విజయ్ మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య అన్నారు. సోమవారం విజయ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, బొల్లెపల్లి వెంకన్న, జటంగి గణేష్, మెంచు చక్రయ్య ఉన్నారు.

దైవభక్తి అలవర్చుకోవాలి

నాగారం : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాదగిరి, నాగు వెంకన్న, హన్మంతు, బంగారు రాజు, మురళీ, సోమేష్, వెంకన్న, సత్తయ్య, మల్లయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

శివాలయానికి ఫ్యాన్లు అందజేత

తిరుమలగిరి : మండల కేంద్రంలోని శివాలయంలో భక్తుల సౌకర్యార్థం దాత దుంపల కృష్ణారెడ్డి సహకారంతో లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం రెండు వాల్ ఫ్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గుండా భాస్కర్, కృష్ణమాచారి, పద్మారెడ్డి, లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.

రాకేశ్ మాస్టర్ మృతికి సంతాపం

అర్వపల్లి : ప్రముఖ నృత్యదర్శకుడు, మానవతావాది రాకేశ్ మాస్టర్ మృతి సినీ లోకానికి, సమాజానికి తీరని లోటని సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్ అన్నారు. సోమవారం అర్వపల్లిలో రాకేశ్ మాస్టర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కోవిడ్-19 సమయంలో వేలాదిమంది కరోనా రోగులకు సేవలందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంది. ధనుంజయ్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీవీ రామయ్యకు నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహదేవ్

సూర్యాపేట : మారుతి విద్యానికేతన్ మాజీ కరస్పాండెంట్ వనమా వెంకటరామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం పాఠశాల ఆవరణలో సంతాపసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీవీ రామయ్య చిత్రపటానికి పాఠశాల చైర్మన్ మీలా మహదేవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రస్టు సభ్యులు అనంతుల ప్రభాకర్, కక్కిరేణి చంద్రశేఖర్, ఏఏ.శర్మ, శ్రీధర్, పాఠశాల ఇన్‌చార్జ్ మందడి సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆరె శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలు సహకరించాలని అర్వపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.యాకలక్ష్మి అన్నారు. సోమవారం పాఠశాలలో పలువురు విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు, బాలాజీ, రేణుక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.